

రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి



షాషాబ్‌గుట్ట దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మంత్రి



ఎంబీసీ చర్చిలో..

# మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సర్వమత ప్రార్థనలు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 9 : మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువారం అర్బన్ తాసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు మంత్రి తన నివాసంలో వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని ఫామ్‌హౌజ్‌లో తల్లిదండ్రుల సమాధి వద్ద వారి ఆశీర్వాదం తీసుకున్నారు. తరువాత సతీ మణి శారదతో కలిసి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. నేరుగా ఎంబీ చర్చిలో పాస్టర్ల ఆశీర్వచనాలు తీసుకొని, అనంతరం ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షాసాబ్‌గుట్టలోని హజ్రత్ సయ్యద్ మర్దాన్‌అలీషా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా పీఠాధిపతి సయ్యద్‌అబ్దుల్‌రజాక్‌ఖాద్రీ, మతపెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం న్యూటౌన్ పార్టీ కార్యాలయం చేరుకొని, జనావాహినితో కలిసి ర్యాలీగా నామినేషన్ వేసేందుకు బయలుదేరారు.

## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

భూత్పూర్, నవంబర్ 9 : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తాటికొండ, నెహ్రూనగర్‌కాలనీ, ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి చేసి దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

## 10 నామినేషన్లు దాఖలు

మహబూబ్‌నగర్, నవంబర్ 9 : మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి పది నామినేషన్లు దాఖలు అయ్యాయి. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మూడు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఎంఏ ఖాదార్ ప్రగతిశీల నుంచి సమాజ్ పార్టీ, కృష్ణ భారతీయ చైతన్య యువజన పార్టీ, కే. రాములు ధర్మసమాజ్ పార్టీ, అశోక్‌కుమార్ గజ్‌బినకర్ స్వతంత్ర, రవి, మహ్మద్ శరీఫ్ స్వతంత్ర అభ్యర్థులుగా తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్‌కు అందజేశారు.

# ఇంటింటికీ గులాబీ దళం



మహ్మదాబాద్ : మంగంపేట్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



గండీడ్ : రుసుంపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మాధవి

మహ్మదాబాద్, నవంబర్ 9 : ఇంటింటికి గులాబీ దళం చేరుకొని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దూసుకెళ్తున్నది. గురువారం జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగంపేట్, మంగంపేట్ తండా, చౌదర్‌పల్లి పెద్దతండా, చౌదర్‌పల్లి, మహ్మదాబాద్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ఓటేసి మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి మరోసారి మహేశ్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్యక్షుడు పెంట్యానాయక్, భిక్షపతి, సర్పంచులు పార్వతమ్మ, గీతాబాయి, వెంకటమ్మ, నాయకులు గోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, కిష్టయ్య, రాజేశ్వర్, రాజు గౌడ్, ఆంజనేయులు గౌడ్, సత్యం, నర్సింహులు, తిర్మలేశ్, శివకుమార్, వెంకటయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.

### గండీడ్‌లో..

గండీడ్, నవంబర్ 9 : పరిగిలో కొప్పుల మహేశ్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎంపీపీ మాధవి తెలిపారు. గురువారం మండలంలోని రుసుంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజలకు వివరించారు. ప్రజలు బీఆర్‌ఎస్ అమలు చేసిన సంక్షేమాలను దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటేయ్యాలన్నారు. అదేవిధంగా మండలంలోని జంగంరెడ్డిపల్లి, వెన్నాచేడ్ ఆయా గ్రామాల్లో సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం కొనసాగించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ హన్మంతు, నాయకులు వెన్నాచేడ్ రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, మల్లికార్జున్, వెంకటయ్య, రమేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, కృష్ణయ్య, శ్రీనివాస్, బాలరాజు, గోవిందు, వెంకట్‌రాములు, రాములు, మల్లేశ్ పాల్గొన్నారు.

### మహబూబ్‌నగర్ మండలంలో..

పాలమూరు, నవంబర్ 9 : మహబూబ్‌నగర్ మండలం జమిస్తాపూర్, తెలుగుగూడెం, ఇప్పలపల్లి, కోడూరు, పోతన్‌పల్లి, ధర్మాపూర్, కోటకదిర, దివిటిపల్లి, అంబట్‌పల్లి ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఆయా గ్రామాల సర్పంచులు ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధి పథకాలను, మ్యానిఫెస్టోలో ఉన్న హామీల గురించి వివరిస్తున్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మద్దతుగా కారుగుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు రాంచంద్రయ్య, శ్రీకాంత్‌గౌడ్, జరీనాబేగం, మమత, మల్లురమ్య, సత్యమ్మ, వెంకటయ్య, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్‌కు తరలిన గులాబీ శ్రేణులు



ఎదిర నుంచి వస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 9 : మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువారం నామినేషన్ వేశారు. నామినేషన్‌కు భారీ సంఖ్యలో 49 వార్డుల నుంచి కౌన్సిలర్లు, వార్డు నాయకులు, గులాబీ శ్రేణులు తరలివచ్చారు. ఎదిర, అప్పన్నపల్లి, హౌసింగ్‌బోర్డు, ఎనుగొండ, శ్రీనివాసకాలనీ, పద్మావతి కాలనీ, క్రిష్టయన్‌పల్లి, పాల్‌కొండ, పట్టణంలో ఆయా కాలనీ నుంచి పెద్ద సంఖ్యలో వచ్చారు. ఎంఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కౌన్సిలర్లు, నాయకులు హాజరయ్యారు. వార్డుల్లో జై కేసీఆర్, జైజై శ్రీనివాస్‌గౌడ్ నినాదాలు చేస్తు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

## నైపుణ్యాన్ని వెలికితీయాలి

పాలమూరు, నవంబర్ 9 : స్థానిక జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఎన్‌సీసీ క్యాంపు చివరి రోజు భాగంగా హైదరాబాద్ గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ అనిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు క్యాడెట్స్ ఘన స్వాగతం పాలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి కొత్త విషయాలు తెలుసుకోవడం అవసరమన్నారు. ఇలాంటి క్యాంపుల ద్వారా మీలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని పేర్కొన్నారు. అదేవిధంగా క్యాంపులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 20 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కమాండింగ్ ఎస్కే సింగ్, కళాశాల ఎన్‌సీసీ లెఫ్టినెంట్ డాక్టర్ గురురాఘవేంద్రరెడ్డి, ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న ఎన్‌సీసీ క్యాడెట్స్

## బీఆర్‌ఎస్‌లోకి వలసలు

గండీడ్, నవంబర్ 9 : అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి వలసల ప ర్వం కొనసాగుతున్నది. మండలంలోని ఆశిరెడ్డిపల్లిలో గురువారం జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సం దర్భంగా వారికి జెడ్పీటీసీ గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బాలప్ప, సత్తయ్య, మొగులయ్య, శ్రీనివాస్, ఆనంద్, లక్ష్మయ్య, లాలుతో పాటు మరో పది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు గోపాల్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యానాయక్, నాయకులు గోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, వెంకటయ్య, చం ద్రయ్య, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## వరికి మద్దతు ధర

మహబూబ్‌నగర్, నవంబర్ 9 : ఈ వానకాలంలో పండించిన వరి పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని కలెక్టర్ రవినాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వరి పంట క్వింటాకు గ్రేడ్-ఏకు రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 మద్దతు ప్రకటిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, తాలు, మట్టి పెల్లలు, రాళ్లు, వంటివి లేకుండా శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. పండించిన ధాన్యంను రైతులు విక్రయించాలంటే పండించిన ధాన్యాన్ని రైతుల కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించడంతోపాటు బ్యాంక్, ఆధార్‌కార్డు, అకౌంట్ నెంబర్‌తో అనుసంధానం అయి ఉండాలన్నారు. అనుసంధానం లేని వారు మీ సేవా కేంద్రాల్లో అనుసంధానం చేయించుకోవాలని సూచించారు. ధాన్యాన్ని విక్రయించే సమయంలో రైతులు వారి ఓటీపీ నిమిత్తం వారి సెల్‌ఫోన్ వారి దగ్గరే ఉంచుకోవాలన్నారు. ఓటీపీ నెంబర్ వచ్చిన తరువాతే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఫిర్యాదుల కోసం 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు, 18004500 333 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అదనపు ఎస్పీ రాములు, ఆర్డీవో అనీల్‌కుమార్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ప్రవీణ్, డీఎస్‌వో ప్రవీణ్, డీసీవోసుధాకర్, డీఆర్డీవో యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్, పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్




PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.